గంగాజలం..నువ్వుల తైలంతో ఖాందేవ్ క్షేత్రానికి..

నైవేద్యం, గంగాజలంతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

నార్నూర్, జనవరి13 : పుష్య మాసం పౌర్ణిమ సందర్భంగా మండల కేంద్రంలోని కొలువుదీరిన ఖాందేవ్ పుణ్యక్షేత్రంలో అర్ధరాత్రి మహాపూజతో తోడసం వంశీయులు జాతరను ప్రారంభించారు. ఆలయంలో కొలువుదీరిన దేవమూర్తులకు గంగాజలంతో సంప్రదాయ పూజలు చేశారు. నవ ధాన్యాలతో నైవేద్యాన్ని సమర్పించారు. మంగళవారం ఉదయం 9గంటల సమయంలో ఆ వంశం ఆడపడుచు ఆచారం ప్రకారం 3కిలోల నువ్వుల నూనే తాగి దైవ భక్తిని చాటుకోనున్నది.

రోడ్డుకు మరమ్మతులు

మరమ్మతులు పరిశీలిస్తున్న నాయకులు

ఇచ్చోడ, జనవరి 13 : సిరికొండ నుంచి ఇచ్చోడ వెళ్లే రోడ్డు మార్గం సుంకిడి గ్రామ బ్రిడ్జి వద్ద సోమవారం మరమ్మతులు చేపట్టారు. వర్షాకాలం భారీ వర్షాలు పడి సిరికొండ నుంచి ఇచ్చోడ వెళ్లే రోడ్డు మార్గం సుంకిడి గ్రామ బ్రిడ్జి వద్ద వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా మరమ్మతులు చేయించారు. బీఆర్ఎస్ నాయకుడు ఎండీ ఇక్బాల్ మాట్లాడుతూ సమస్యను విన్నవించగానే వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు. త్వరలోనే సిరికొండ నుంచి ఇచ్చోడ వెళ్లే మార్గం డబుల్ రోడ్డు అయ్యే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. మరమ్మతు పనులను బీఆర్ఎస్ నాయకులు ఓరగంటి పెంటన్న, జాదవ్ రోహిదాస్ పరిశీలించారు.

క్రీడలతో మానసికోల్లాసం

• ఇచ్చోడ సీఐ భీమేశ్

గుడిహత్నూర్‌లో వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న సీఐ భీమేశ్

గుడిహత్నూర్, జనవరి13: క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఇచ్చోడ పోలీస్ శాఖ సీఐ భీమేశ్ అన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ యువకులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, టోర్నమెంట్ నిర్వాహకులు చందాపురే కైలాస్, పీఈటీ నాందేవ్, ఎస్ఐ మహేందర్, వివిధ పార్టీ నాయకులు ఆడె శీల, జాదవ్ రమేశ్, పవార్ రవినాయక్, కెంద్రె శివాజీ, బోసారే గణేశ్, చాటే సంబాజీ, ససానే మాధవ్, గజానంద్, వాగ్మరే శైలేందర్, కెంద్రె కుమార్, క్రీడాకారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులతోనే సమాజంలో గుర్తింపు

నార్నూర్, జనవరి13: ఉన్నత చదువులతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుం దెబ్బ)విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావ్ అన్నారు. సోమవారం గాదిగూడ మండలం దాబా(బీ)పంచాయతీ పరిధిలోని పౌనూర్‌లో కుమ్రం భీం అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. గ్రామీణ యువత ఉన్నత చదువుతో పాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి పెందోర్ సంతోష్, టెక్నికల్ అసిస్టెంట్ జాదవ్ వికాస్, మాజీ సర్పంచ్ బాదుబాయి శంభు, నైతం జంగుపటేల్, పెందోర్ గంగారామ్ దేవారి, పెందోర్ సుదర్శన్, గెడం లచ్చు, యూత్ సభ్యులు సోనేరావు, రమేశ్, జ్యోతిరాం, కైలాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నాను మహారాజ్ జాతరలో వాలీబాల్ పోటీలు

సారంగాపూర్, జనవరి 11 : మండలంలోని బండరేవుతండాలో 32వ నానుమహారాజ్ జాతర సందర్భంగా సోమవారం యువకులకు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, ఆర్మూర్ జిల్లాలల నుండే కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్, పర్భాని ప్రాంతాల నుంచి మొత్తం 28 జట్లు పాల్గొన్నాయి. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు హేమలతాలక్ష్మణ్, అధ్యక్షుడు రాథోడ్‌దావు జీనాయక్, ఉపాధ్యక్షుడు రాథోడ్ దత్తురాం, జనరల్‌సెక్రటరీ పీరాజీనాయక్, ట్రేజరరీ ఇనేష్‌నాయక్, జయింట్ సెక్రటరీ నారాయణ, పీడీలు రాంజీ, రాథోడ్‌ప్రేమ్‌సింగ్, జాదవ్‌శేఖర్, విజయ్, పీ దిలీప్, జే. దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

పౌనూర్‌లో వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

సారంగాపూర్ : వాలీబాల్ పోటీలు ఆడుతున్న క్రీడాకారులు

ఆధార్ సెంటర్ ఏర్పాటు

ఖానాపూర్ టౌన్, జనవరి 13 : ఖానాపూర్‌లోని సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్మల్ సబ్ డివిజన్ తపాలా అధికారి సందీప్ సోమవారం తెలిపారు. ఆధార్ సెంటర్‌లో మొబైల్ నంబర్, అడ్రస్ సవరణ, ఫింగర్ ప్రింట్ అప్‌డేట్ చేసుకోవచ్చని సూచించారు. అన్ని తపాలా కార్యాలయాల్లో తపాలా జీవిత బీమా, రికార్డింగ్ డిపాజిట్, వృద్ధులకు సీనియర్ సిటిజన్ పథకం, ఆడ పిల్లలకు సుకన్య సమృద్ధి పథకంలాంటి పొదుపు పథకాలున్నాయని ప్రజలు తపాలా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆరె మరాఠా ఎంప్లాయీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

బైంసా, జనవరి, 13 : పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఆరె మరాఠా ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్లను సోమవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆవిష్కరించారు. ఇందులో అధ్యక్షుడు హనుమంత్ రావు, కార్యదర్శి బోస్లే గంగాధర్, కోశాధికారి బాలాజీ, సంజయ్, దిలీప్, శ్రీకాంత్, బాబూరావు, గౌరవ అధ్యక్షుడు వసంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100కు అనవసరంగా ఫోన్ చేయద్దు

కుభీర్, జనవరి 13 : అత్యవసర సమయంలో డయల్ 100 తోబుట్టువుగా పని చేస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రవీందర్ కోరారు. ఆదివారం రాత్రి సాంవ్లికి చెందిన నలుగురు వ్యక్తులు అతిగా మద్యం తాగి అందులో రోహిత్ డయల్ 100కి పలుమార్లు ఫోన్ చేసి సమస్య చెప్పకుండా పోలీసులు సాంవ్లి గ్రామానికి రావాలని న్యూసెన్స్ చేశాడని దీంతో ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అత్యవసర వేళల్లోనే డయల్ 100ను వినియోగించుకోవాలని ఎస్ఐ కోరారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక పండుగలు

ముగ్గులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జనవరి, 13 : మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. సోమవారం భైంసాలోని నర్సింహ కళ్యాణ మండపంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పెండెపు కాశీనాథ్, ప్రముఖ వైద్యులు డా. దామోదర్ రెడ్డి, బబ్రు మహారాజ్, బీఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్, సరికొండ దామోదర్, కృష్ణ దాస్, డా. నగేశ్, వెంకట్ రెడ్డి, పురస్తు గోపాల్, తదితరులు ఉన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

కడెం,జనవరి13 : తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణమవుతుందని,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ గురుకులాలను తీర్చిదిద్దుతామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతలతో కలిసి కామన్ ఎంట్రాన్స్ టెస్ట్-2025కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సాంఘిక, గిరిజన, బీసీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు, తదితర జిల్లాలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు http://tgcet.cgg.gov.inఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా ఏడీకి సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, జనవరి13: జనగామ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నిర్మల్, మంజులాపూర్‌కు చెందిన భోజన్నను సోమవారం నిర్మల్ జిల్లా టీయూటీఎఫ్ నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. భోజన్న గతంలో నిర్మల్ జిల్లా విద్యాశాఖలో, ఆదిలాబాద్ డైట్ కళాశాలలో పర్యవేక్షకుడిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.మురళిమనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తొడిశెట్టి రవికాంత్, వహీద్ ఖాన్, నాయకులు ఎన్.శరత్‌చందర్‌రెడ్డి, మేడారం శ్రీనివాస్, మతిన్, వీ.ముత్తన్న, భోజన్న తదితరులు ఉన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

ట్రోఫీతో కొట్టే అభిషేక్

దస్తురాబాద్, జనవరి 13 : మండలంలోని మున్యాల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కొట్టే అభిషేక్ రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటి 3 పథకాలను గెలుచుకొని శెభాష్ అనిపించుకున్నాడు. కోదాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఓపెన్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్-2025లో మండలానికి చెందిన కొట్టే అభిషేక్ 102 కేజీల కేటగిరి యూత్ విభాగంలో సిల్వర్ మెడల్, జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్, సీనియర్ విభాగంలో బ్రాంజ్ మెడళ్లను గెలుచుకొని తన సత్తాను చాటుకున్నాడు. అభిషేక్‌ను పాఠశాల హెచ్ఎం వామాన్ రావు, పీఈటీ నవీన్, ఉపాధ్యాయులు, కుటుంబీకులు, గ్రామస్తులు అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

కుంటాల, జనవరి, 13 : సత్యం భూమన్న జ్ఞాపకార్థం ఆయన మనువడు సత్యం గిరీశ్ ఆధ్వర్యంలో సోమవారం 18వ ఎల్‌పీఎల్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, మాజీ సర్పంచ్ దత్తురామ్ పటేల్, వీడీసీ చైర్మన్ ముత్యం రెడ్డి, వీడీసీ సభ్యులు గోనె గజ్జారాం, గౌతమ్, ప్రమోద్, రాజు, అజయ్, ఎల్‌పీఎల్ చైర్మన్ మల్లా రెడ్డి, చిన్నోళ్ల అశోక్ (వైస్ చైర్మన్), మేనేజ్‌మెంట్ సభ్యులు దత్తు, ఆకాష్, అనిల్, సుంకరి మహేందర్, గణేశ్, రవి, భాస్కర్ రెడ్డి, గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

హత్య కేసులో ఇద్దరి రిమాండ్

ముథోల్, జనవరి, 13 : హత్య కేసులో ఇద్దరిని అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ముథోల్ సీఐ మల్లేశ్ తెలిపారు. మండల కేంద్రమైన ముథోల్‌లో కోలి గల్లీకి చెందిన కరుణ్ శనివారం హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుడి తండ్రి ఏఎస్ఐ రాందాస్‌ను, మృతుడి బావ కానిస్టేబుల్ అనిల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని హత్య కేసు నమోదు చేశారు. కేసులో భాగంగా అదుపులో ఉన్న రాందాస్, అనిల్‌ను సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ముథోల్ సీఐ మల్లేశ్ తెలిపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సీఐ పేర్కొన్నారు.





దుప్పట్ల పంపిణీ

బోథ్, జనవరి 13 : మండలంలోని గిరిజన గ్రామాలైన మామిడిగూడ, గొల్లాపూర్, పార్డి(కే) గ్రామాల్లో తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలి కాలం దృష్ట్యా సొసైటీ చైర్మన్ తుల అరుణ్‌కుమార్ సమకూర్చారు. వృద్ధులకు దుప్పట్లతో పాటు పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, శిక్షణ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆయా గ్రామాల పటేళ్లు పాల్గొన్నారు.

మాన్కాపూర్‌లో..

గుడిహత్నూర్, జనవరి13: గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఆదివాసీ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వంద మంది గిరిజన వృద్ధులకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ మహేందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పతంగుల పంపిణీ

ఎదులాపురం, జనవరి 13: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏకదంత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చించరవాడలో చిన్నారులకు పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అరుణ్, కార్యదర్శి జోగు హరీశ్, కోశాధికారి చందు. సలహాదారులు రాజ్కుమార్, ముఖ్య సభ్యులు జోగు శివ, చుక్కలవార్ మయూ, లక్ష్మీ నారాయణ, గండేవార్ శివ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం ఎంప్లాయీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

జైనథ్, జనవరి 13 : తెలంగాణ రాష్ట్ర రజక సంఘం ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్‌ను సోమవారం మండలకేంద్రంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం ఎంప్లాయీస్ యూనియన్ ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు అరుగుల స్వామి, ముస్కు స్వామి, ప్రధాన కార్యదర్శి అంపెల్లి లక్ష్మీ నారాయణ, గౌరవ సలహాదారులు ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, బండి అశోక్, సట్ల శంకర్, జీ.పోచ్చయ్య, ఏ.శ్రీనివాస్, జీ.గోపాల్ పాల్గొన్నారు.

పోటీల్లో యువత పాల్గొనాలి

ఉట్నూర్, జనవరి 13 : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'యంగ్ ఇండియా కే బోల్' కార్యక్రమంలో యువత పాల్గొనాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యంగ్ ఇండియా కే బోల్ సీజన్-5 పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా యువతి, యువకులను మేలుకొల్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు అవగాహన

భైంసా, జనవరి, 13 : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని గాంధీ గంజ్, మార్కెట్ యార్డులో వాహన డ్రైవర్లకు సోమవారం పట్టణ ఎస్ఐ గౌస్ అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇందులో ఏఎస్ఐ దేవురావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇటుక బట్టీల తనిఖీ

భైంసా, జనవరి, 13 : బాసర సర్కిల్ పరిధిలో 18 ఇటుక బట్టీలను సోమవారం అధికారులు తనిఖీలు చేశారు. అందులో 7 ఇటుక బట్టీల్లో ఉన్క, బొగ్గు ఉపయోగిస్తున్నారని, మిగిలిన 11 ఇటుక బట్టీల్లో కర్ర ఉపయోగించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో ఎఫ్ఆర్‌వో అనిత, డిప్యూటీ ఎఫ్ఆర్వో ఇర్ఫానుద్దీన్, హర్షద్ రాజా, అలీమ్, వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన

ఉట్నూర్ రూరల్, జనవరి 13: నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండంలోని నీలగొంది, గోండ్‌గూడ, కామాయి పేట్, ఎక్స్‌రోడ్ గ్రామాల్లో సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు భద్రత, వ్యవసాయం, ఆరోగ్యం, డ్రగ్స్ నిర్మూలన వంటి వాటిపై కళాకారులు అవగాహన కల్పించారు. ఇందులో కళాకారులు గోవింరావు, శంకర్, ఆశీష్, నగేశ్ పాల్గొన్నారు.

కృష్ణజింకపై కుక్కల దాడి

గాయపడిన కృష్ణజింక

ఎదులాపురం, జనవరి 13 : కుక్కల బారిన పడి తీవ్ర గాయాలపాలైన కృష్ణజింకను ఆదిలాబాద్‌లోని పిట్టలవాడ కాలనీవాసులు కాపాడారు. ఆదివారం రాత్రి కృష్ణజింకను వీధి కుక్కలు తరుముతూ దాడి చేశాయి. పిట్టలవాడలోకి వచ్చిన జింకను యువకులు కాపాడి మావల పోలీసులకు అప్పగించారు. పోలీసులు అటవీ రేంజ్ అధికారి గులాబ్ సింగ్‌కి సమాచారం ఇవ్వగా బీట్ అధికారి ఆ కృష్ణజింకకు పశు వైద్యాధికారులతో చికిత్స చేయించారు. అనంతరం సోమవారం హరితవనంలో వదిలేశారు.

కుక్కల దాడిలో గొర్రె మృతి

బోథ్, జనవరి 13 : మండలంలోని ధన్నూర్(బీ) గ్రామానికి చెందిన షేక్ పెద్ద మోహినుద్దీన్‌కు చెందిన గొర్రె సోమవారం కుక్కల దాడిలో మృతి చెందింది. మేతకు వెళ్లిన గొర్రెను కుక్కలు హతమర్చాయి. మృతి చెందిన గొర్రెలు విలువ రూ.12 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. పశుసంవర్ధక అధికారులు స్పందించి నష్టపరిహారం ఇప్పించాలని బాధితుడు కోరుతున్నాడు.

భక్తి కార్యక్రమాలపై రాజకీయం తగదు

• మాజీ మంత్రి జోగు రామన్న

పూజ చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, జనవరి 13 : భక్తి కార్యక్రమాలపై రాజకీయాలకు ఎలాంటి తావు లేదని, ప్రతి ఒక్కరూ సనాతన హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని మాజీ మంత్రి జోగు రామన్న సూచించారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పిప్పల్‌దరి గ్రామంలో నిర్వహిస్తున్న భవ్య జ్ఞానేశ్వర బాజీరావు బాబా సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహించగా మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సందర్భాల్లో కొందరు భక్తి కార్యక్రమాలను రాజకీయం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో భక్తి కార్యక్రమాలను ఆధ్యాత్మిక భక్తి భావనలు పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దుర్గామాత ఆలయంలో శత చండీ యాగం జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. పలు ఆలయాలకు ప్రహరీల నిర్మాణం, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చందాల రాజన్న, గండ్రత్ రమేశ్, సేవ్వా జగదీశ్, బట్టు సతీశ్, రమణ, అప్కామ్ గంగయ్య, ఉగ్గే విఠల్ పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రామన్న

జిల్లా రైతాంగంతోపాటు ప్రజలందరి కష్టాలు తొలగి, ప్రతి ఇల్లూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి జోగు రామన్న ఆకాంక్షించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పతంగులు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ సహజమైన దారాలను వాడాలని చైనా మాంజాలను వాడొద్దని సూచించారు. మాంజాల ద్వారా పక్షులతో పాటు మనుషులకు హాని కలిగే ప్రమాదముందని తెలిపారు.

నిర్మల్‌లో భోగి వేడుకలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ఘనంగా భోగి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,13: నిర్మల్ పట్టణంలో సోమవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో భోగి మంటలను వెలిగించారు. కష్టనష్టాలు సాధక బాధ కాలన్నీ భోగిమంటల్లో కాలిపోయి అంతా శుభమే జరగాలని కోరుకుంటూ ఒకరికి ఒకరు భోగిపండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గోదా రంగనాథుల కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు కొండమాచార్యులు

దస్తురాబాద్, జనవరి 13: దస్తురాబాద్ మండల కేంద్రంలోని నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం ధనూర్మాసం ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదాదేవి-రంగనాథుల కల్యాణాన్ని ఆలయ అర్చకుడు కొండమాచార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రానికి ప్రధానోపాధ్యాయుడు కోట వేణు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. రేవోజీపేటలోని రామాలింగేశ్వర స్వామి ఆలయంలో వొద్దిపర్తి వంశీకృష్ణ చార్యుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు.

అభిమాని పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

పాదయాత్రగా వెళ్తున్న యువకుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, జనవరి 13 : మండలంలోని ధన్నూర్ డీ గ్రామానికి చెందిన పవార్ ద